

## బ్లాక్ స్పాట్స్ నివారణ చర్యలు తప్పనిసరి

3

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం । 25 । సెప్టెంబరు । 2025 । పేజీలు 5

# బ్లాక్ మార్కెట్‌కు యూరియా

### చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు

ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు వనం సుధాకర్




3

## అన్నపూర్ణాదేవి అలంకరణ



కథనాలు లోపలి పేజీల్లో

## యువకుడి దారుణ హత్య

4






## విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి

2

3

## పొలాల్లోని ఇసుక మేటలు ఉపాధి హామీతో తొలగింపు : ఏడిఏ అపర్ణ





## కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం

బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పని చేస్తోందని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తెలిపారు. బుధవారం చందూర్, మోస్రా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వివరించారు. వాటిని ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తల కర్తవ్యమని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా ఉంటేనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ సురేష్ బాబా, మాజీ జెడ్పిటిసి అంబర్ సింగ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాలెక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లక్ష్మణ్, చందూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు చికిత్స మందుల పంపిణీ

బీర్కూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి). స్వస్త్ నారి స్వశక్త్ అభియాన్ పరివార్ లో భాగంగా పిహెచ్ సి బీర్కూర్ నందు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా 102 మంది రోగులకు చికిత్స చేసి, మందులు పంపిణి చేశారు ఈ ప్రోగ్రాం లో మెడికల్ ఆఫీసర్ నాగ గిరీష్, మెడికల్ సిహెచ్ఓ రవీందర్. నర్సమ్మ సూపెర్వైజర్ లు పాల్గొన్నారు.

## బీర్కూర్ ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

బీర్కూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)
బీర్కూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఏస్ ఐ మహేందర్ ను బీర్కూర్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు ఈ కార్య క్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, శశి కాంత్,కొరిమె రఘు, అహ్మద్, .అంబిలి బస్వరాజ్ పటేల్, ఆవారీ గంగారం, రఘు, సందీప్, అశోక్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం

భిక్కనూరు సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా, బుధవారం సూపర్ స్పెషాలిటీ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపులో చెవి ముక్కు గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్ కె రిహానా, నేత్ర వైద్యుడు విజయ భాస్కర్, ముజామిల్ పాల్గొన్నారు .ఈ క్యాంపులో సుమారు 40 చెవి ముక్కు గొంతు నేత్ర సంబంధిత వ్యాధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని పరీక్షించి తగిన మందులు ఇవ్వడం జరిగింది, శస్త్ర చికిత్స అవసరం ఉన్నవారికి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.అదేవిధంగా వైద్యాధికారి యమీమా ఆధ్వర్యంలో ....రామేశ్వర్పల్లి, ఇసన్నపల్లి, కాచాపూర్ గ్రామాలలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా పై గ్రామాలలోని ఉప కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అమిత, ప్రశాంత్ ,పూజ ,ఏఎన్ఎంలు శ్యామల, మాధవి, యశోద, మరియు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

రాజంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత మేగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, కుటుంబాల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్ని విభాగాల స్పెషలిస్ట్ వైద్యులను ఆహ్వానించి ఉచిత వైద్యం, మందుల పంపిణీ నిర్వహించామని తెలిపారు. ఈ క్యాంప్‌లో గైనకాలజిస్ట్ డాక్టర్ సుమన్ రెడ్డి, ఫిజీషియన్ డాక్టర్ మనోజనా, పిల్లల వైద్యుడు డాక్టర్ శ్రావణ్, జనరల్ సర్జన్ డాక్టర్ మౌనిక, నేత్ర వైద్యురాలు డాక్టర్ రమ్య, ఇఎన్టి వైద్యురాలు డాక్టర్ భవ్య శ్రీ, చర్మ వైద్యుడు డాక్టర్ సచిన్ గోయల్, సైకియాట్రిస్ట్ డాక్టర్ అంకూర్ శుక్ల వైద్యం అందించారు. వైద్యం కోసం వచ్చిన రోగులకు అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ మొహమ్మద్ మంజూర్, గంగామణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఫార్మసిస్ట్ పద్మ, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ఎంలు వినోద, మంజులా, చందబి, రజితతో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## దసరా రోజున జాతీయ పతాకాన్ని ఎగరేయాలని పిలుపు



రాజంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల కేంద్రంలో బుధవారం జెండా దించే కార్యక్రమం ప్రారంభమవడంతో గ్రామమంతా పండగ వాతావరణంలో కళకళలాడింది. చుట్టుపక్కల ఎక్కడా జరగని ప్రత్యేకమైన ఈ జెండా పండుగను రాజంపేటలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. గ్రామ పెద్దలు కాసం రామిరెడ్డి, సాయిబాబా పటేల్, కుల సంఘాల పెద్దల సహకారంతో ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. 60 అడుగుల ఎత్తైన కర్రపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ పతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న ఈ జెండా పండుగను దసరా రోజున మరింత ఘనంగా నిర్వహించాలని, గ్రామ ప్రజలంతా ఐక్యంగా కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లు



ఎల్లారెడ్డి, సెప్టెంబర్-24(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పట్టణంలో బతుకమ్మ పండుగ ఏర్పాటును బుధవారం స్థానిక నాయకులు పర్యవేకించారు. పట్టణంలోని కొచ్చేరు వద్ద జేసీబీతో అక్కడ ఉన్న ముళ్ళపొదలను తొలగించారు. ట్రాక్టర్ తో చెరువు పరిసర ప్రాంతాల ను చదును చేయించి శుభ్రం చేశారు.అలాగే ఆజాద్ గ్రౌండ్ లో బతుకమ్మలు ఆడే స్థలాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్. మాజీ సర్పంచ్ పప్ప వెంకటేశం. కో ఆప్షన్ ఎడ్ల కిషన్ మున్సిపాలిటీ అధికారులు అంజయ్య మహేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని పెద్ద చెరువు, జూనియర్ కళాశాల, గండి చెరువు తదితర ప్రాంతాల్లో కూడా బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యర్యంలో ఏర్పాటు చేశారు.

## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి



సదాశివనగర్ సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన సటెల్లి రాజు (40) బుధవారం తన పొలం వద్ద బోర్ మోటార్ సమీపంలో గ్రాస్ కటింగ్ మిషన్ తో గడ్డి కోస్తుండగా విద్యుత్ తీగ తెగిపడి యంత్రానికి తగలడంతో ఆయనకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారని ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు . మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వినతి



రాజంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని సిబ్బంది వినతి పత్రం సమర్పించారు. మొత్తం 21 బిల్లులు స్టేషనరీ, ప్రింటింగ్, విద్యుత్, ఇంటర్నెట్, నీటి చార్జీలు, ఎంసీసీ మెటీరియల్ వంటి ఖర్చులకు సంబంధించినవని పేర్కొన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంట్స్ అసిస్టెంట్లు మాట్లాడుతూ నెలలుగా అడ్మినిస్ట్రేటివ్ ఆమోదం లేకపోవడంతో కార్యాలయ ఖర్చులను తామే తమ సొంత డబ్బులతో భరించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో బాలకృష్ణ ను కోరారు



## ఎనిమిదేండ్లు భారం మోపి ఇప్పుడు జిఎస్టి సంబరాలా?

**జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి**

రామారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
8 సంవత్సరాలు సామాన్య ప్రజలపై, బడుగు బలహీన వర్గాలపై జిఎస్టి పన్నువేసి నడ్డి విరిసిన బిజెపి ప్రభుత్వం, జీఎస్టీ ని తగ్గించి సంబరాలు జరుపుకోవడం ఎలా అని ప్రశ్నించారు.నల్ల డబ్బుతో ప్రతి కుటుంబానికి, బ్యాంకు ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా జమ చేయలేదని పేర్కొన్నారు. రైతులకు రసాయన ఎరువులు అందించవలసిన,కేంద్ర ప్రభుత్వం రైతుల పై రాజకీయం చేస్తుందని, రూ 1500 ఉన్న పోటాష్, రూ 18 వందలకు పెంచి రైతుల నడ్డి విడిచిందని, పైకి రైతులపై ముసలి కన్నీరు కార్చడం సరైనది కాదని పేర్కొన్నారు. ఇకనైనా బిజెపి ప్రభుత్వం పేద బడుగు బలహీనవర్గాల కోసం పనిచేయాలని సూచించారు



# బ్లాక్ మార్కెట్‌కు యూరియా

**చోద్యం చూస్తున్న వ్యవసాయ అధికారులు**

**ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యుడు వనం సుధాకర్**

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24. (ప్రజాజ్యోతి)**



రైతుల పంటల ప్రయోజనార్థం వస్తున్న యూరియా బ్లాక్ కు తరలిస్తూ కొందరు ప్రైవేట్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారని, ఇదంతా చూస్తూ వ్యవసాయ అధికారులు చూసినట్లు వ్యవహరిస్తున్నారని ఎంసిపిఐ యు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ ఆరోపించారు. ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పంటల అదును దాటిపోతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కావడం లేదని ఒకవైపు రైతు తీవ్ర కష్టాల్లో ఉంటే వారిని పట్టించుకునే నాదుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్ డీలర్ల చేతుల్లోకి వెళ్లిన యూరియాకు అదనంగా రేటు పెంచుతూ లింకులు అంటగడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ జిల్లా నాయకులు నర్సింలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్ర – రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు

**లాభానా అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్**



గాంధారి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి) లాభానా రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ ప్రకటించినట్టుగా, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని లభాన తాండాల్లో త్వరలో 'పల్లె నిద్ర' కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు తాండ తాండలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.సీనియర్ కమిటీ, యువత కమిటీ, ఖేల్ ఖుడ్ కమిటీ, మహిళా కమిటీలు త్వరలోనే ఏర్పాటుకానున్నాయని తెలిపారు. దసరా పండుగ అనంతరం నారాయణఖేడ్ తాలూకాలో ఈ కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.అలాగే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగితే "చలో హైదరాబాద్ %–% చలో ఢిల్లీ" ఉద్యమాలు తప్పవని స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రజల్లో జాగరణ కల్పించేందుకు తాను కృషి చేస్తానని తాన్ సింగ్ నాయక్ తెలిపారు.తడ్కాల్ తాండ, కంగ్టిలోని జ్వాలాముఖి మాతా మందిరం వద్ద జరిగిన ఈ సమావేశంలో సంత్ మంగళ్ చంద్ మహారాజ్, జిల్లా అధ్యక్షులు బంతిలాల్, డాక్టర్ గంగాసింగ్, బన్సీలాల్, హసరాజ్, జగదీష్ నాయక్, బస్సి రాతిరామ్, నానాక్, రామ్ మహేందర్ తదితర లాభానా నాయకులు, కార్బరి, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణ



రామారెడ్డి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి నవరాత్రుల లో భాగంగా మూడవ రోజు దుర్గా దేవి అన్నపూర్ణ దేవి అమ్మవారు గా అలంకరణ చేయడం జరిగింది.ఈ అలంకరణలో పూజిస్తే ఆయురారోగ్యాలతో పాటు అష్టఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల్లో అపార నమ్మకం సకల ప్రాణ కోటికి జీవనాధారం అన్నం,అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు.ఆది భిక్షువైన ఈశ్వరునికి భిక్షపెట్టిన అమ్మ అన్నపూర్ణా దేవి. ని స్మరించుకోవడం జరిగింది.అని పూజారి నాగరాజ్ శర్మ అన్నారు.



## పొలాల్లోని ఇసుక మేటలు ఉపాధి హామీతో తొలగింపు : ఏడిఏ అపర్ణ

బిక్కనూరు,సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో భిక్కనూరు మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి, అంతంపల్లి గ్రామాలలోని వ్యవసాయ పొలాల వద్ద వ్యవసాయ శాఖ ఏడిఏ అపర్ణ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ...పొలాల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించడానికి ఉపాధి హామీ పథకం లో భాగంగా పనిని కల్పిస్తామని, పంటనష్ట పరిహారం పూర్తి వివరాలను అధికారులకు పంపించామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మద్దికుంట గ్రామ నూతన జీపీఓ గా సూర్య వంశీ

రామారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామ రెవిన్యూ అధికారిగా,గ్రామ పరిపాలన అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా విఆర్ఓ ల స్థానం లో జీపీఓ లను నియామకం జరిగింది.మద్దికుంట గ్రామ పరిపాలన అధికారిగా సూర్య వంశీ నియామకం జరిగింది.సూర్య వంశీ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను నా పరిధిలో అయ్యో ప్రతి పనిని ప్రజలకు చేస్తాను నా సహకారం, సేవ ప్రజలకు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా నిర్మించండి

భిక్కనూరు, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి) బిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ సచివాలయ కార్యదర్శి సమీదారెడ్డి ఉచిత ఇసుక స్లిప్పుల పంపిణీ చేశారు.లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఐదు లక్షల రూపాయలు మరియు ఐకెపి ద్వారా అందే డబ్బులతో ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు యాదగౌడ్, బీసీ సంక్షేమ జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బ్లాక్ స్పాట్స్ నివారణ చర్యలు తప్పనిసరి

### దేవాలయాలు, ప్రార్థన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి

### ఎస్పి యం. రాజేష్ చంద్ర

మాచారెడ్డి సెప్టెంబర్ 24.(ప్రజాజ్యోతి)

మాచారెడ్డి పోలీస్టేషన్ ను " వార్షిక తనిఖీలలో " భాగంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సిబ్బంది అందరితో మాట్లాడడం జరిగింది. పోలీస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పోలీస్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్, మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను మాచారెడ్డి ఎస్సై అనిల్ ని అడిగి తెలుసుకున్నారు.

బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. సస్పెక్ట్ ప్రతి కదలికపై నిఘా పెట్టాలని, నేరాల అదుపుకు పటిష్టమైన గస్తీ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. దేవాలయాలు, ప్రార్ధన స్థలాలు, బ్యాంకుల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌కి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.




కామారెడ్డి నుండి సిరిసిల్లకు వెళ్లే స్టేట్ హైవే మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నందున రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి నివారణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఆదేశించారు.

దుర్గా నవరాత్రి సందర్భంగా అవాంచనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, పోలీసు బందోబస్తు మరియు నైట్ పేట్రోలింగ్‌ను మరింత పెంచాలని సూచించారు.

విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు తమ గ్రామాలను తరచూ సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నేరాల నివారణకు చురుగ్గా పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. అలాగే సైబర్ నేరాలను అరికట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు సైబర్ సేఫ్టీపై సూచనలు ఇవ్వాలని, ప్రత్యేకంగా యువతలో సైబర్ అవగాహన పెంచాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి. శ్రీధర్, మాచారెడ్డి ఎస్‌హెచ్ఓ యస్ అనిల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

## ఆర్గొండ గ్రామానికి చెందిన సతీష్‌గా గుర్తింపు



రాజంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండల పరిధిలోని ఆర్గొండ గ్రామానికి చెందిన తమ్మన్నా గారి సతీష్ కుమార్ (32) దారుణ హత్యకు గురయ్యాడు. తిరుపతి రిలయన్స్ ఓవర్ బ్రిడ్జి కింద రైల్వే ట్రాక్ పక్కన యువకుడి మృతదేహం కనిపించడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేసి పోలీసులకు సమాచారం అందించారు. స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా, అతనిని మద్యం బాటిల్ పగలగొట్టి గొంతు కోసి హత్య చేసినట్లు గుర్తించారు. మృతుడు ఆర్గొండ గ్రామానికి చెందిన సతీష్ కుమార్ అని గుర్తింపు లభించింది. ఈ ఘటనపై జీఆర్పీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామస్తులు హత్య వెనుక గల కారణాలు వెలుగులోకి తేవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.



## అన్నపూర్ణ అవతారంలో దుర్గాదేవి

గాంధారి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)
శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గాంధారి మండలంలోని పొత్తంగల్ కలాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాల్లో మంగళవారం మాత శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.అమ్మవారి అలంకరణను చూడటానికి ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.స్థానిక భక్తులు మాట్లాడుతూ %-% "ప్రతి రోజూ అమ్మవారు భిన్న అవతారాలలో దర్శనం ఇస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది" అని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రత్యేక అలంకరణలతో ఉత్సవాలను కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## అన్నపూర్ణ దేవిగా దర్శనం

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి
కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలో ఈరోజు అన్నపూర్ణ దేవి అవతారం ఎత్తింది శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి కామారెడ్డి మండల్ లోని ఇస్రోజివాడి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాలు బుధవారం మాత శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ అవతంలో భక్తులకు దర్శనమిచ్చింది అమ్మవారి అలంకరణను చూడడానికి ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు దుర్గ శివ సమితి కమిటీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దాబా యజమాని బైండోవర్



కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 24. (ప్రజాజ్యోతి). బిచ్కుంద మండలంలోని పత్లాపూర్ గ్రామ శివారులో గల 36 దాబా యజమాని బలిజ గంగాధర్, తండ్రి: హనుమంతరావు, తేది 26-06-2025 న ఎటువంటి పర్మిషన్ లేకుండా తన దాబాలో మద్యం విక్రయాలు, సిట్టింగ్ నిర్వహించడం వల్ల పోలీసు వారు రైడ్ చేసి కేసు నమోదు చేసి, బిచ్కుంద ఎమ్మార్వో వద్ద రూ.50,000/-కు ఒక సంవత్సరం కాలానికి బైండోవర్ చేయడమైనది. కానీ 22-09-2025 న మరల అదే దాబాలో అక్రమ సిట్టింగ్ నిర్వహించగా, పోలీసులు రైడ్ చేసి పట్టుకోవడం జరిగింది. మొదటి బైండోవర్ ను ఇద్దరు డాబాలలో మద్యం అమ్మడం సిట్టింగులు నిర్వహించడం అతిక్రమించినందున, బిచ్కుంద ఎస్ఐ గంగాధర్ ను బిచ్కుంద ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేపించి రూ.50,000/- జరిమానా విధించడమైనది. జిల్లా ఎస్పి మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని దాబా యజమానులు వారి దాబాలలో మద్యం విక్రయాలు, సిట్టింగ్ లాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము. ఒకసారి బైండోవర్ చేసిన తరువాత మళ్లీ ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే జరిమానాలు మరియు కఠిన చర్యలు తప్పవు అని తెలిపినారు.

## బతుకమ్మ సంబరాలు

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి
కామారెడ్డి కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలోని బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు విద్యార్థులు అధ్యాపకులు తంగేడు గునుగు బంతి చామంతి వంటి పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను మధ్యలో ఉంచి ఆనంద ఉత్సవాలతో పండుగను జరుపుకున్నారు ఈ బతుకమ్మ సంబరాలలో అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## కొనసాగుతున్న పరివార్ అభియాన్



ఎల్లారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
మండలంలోని మాత్తమల్ పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ క్యాంపు కొనసాగుతుందని బుధవారం వైద్యులు తెలిపారు. ఇందులో భాగంగా 53 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 6గురు మహిళలకు క్యాటరక్ట్ ఆపిరేషన్ కు పంపడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ పథక ప్రధాన ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత తల్లి శిశు సంరక్షణ, మంచి పోషకాహారం, పరిశుభ్రత జీవన శైలి పై ప్రత్యేక అవగాహన, మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాధికారత కోసం కుటుంబ ఆరోగ్య నిర్ణయాలలో మహిళ న్యాయకత్వం, సమాన భాగస్వామ్యంలపై ఆశ వర్కర్లు మహిళా సంఘాలతో చైతన్యం వంటివి కార్యాచరణలో ఉన్నట్లు తెలిపారు. అలాగే అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై వైద్య పరీక్షలు చేయడం జరిగితుందని పేర్కొన్నారు. అనంతరం ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, జనార్ధన్ రెడ్డి, సూపర్వైజర్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ కన్వీనర్ గా శ్రీకాంత్




గాంధారి, సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)
చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా జువ్వాడి శ్రీకాంత్ మాట్లాడుతూ %-% "రాష్ట్ర ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే తన నియామకానికి కృషి చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, గోపి రజక్‌లకు ధన్యవాదాలు తెలిపారు.ఇక ఈ నెల 26న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనుంది. ఉత్సవాలను ఘనంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని శ్రీకాంత్ వెల్లడించారు.

## మహా అన్నదానం

రామారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని రథాల గైన్ దుర్గామాత ప్రాంగణంలో గురువారం మధ్యాహ్నం మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమాన్ని భక్తులు ప్రజలు పాల్గొని అమ్మవారి సేవకు పాత్రులు కాగలరని మండప నివాహకులు తెలపడం జరిగింది





## సామూహిక కుంకుమార్చన

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్24,(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట మండలంలోని కిచ్చన్నపేట దుర్గామాత మండపంలో దేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం సామూహిక కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సామూహికంగా మండపంలో ఆశీనులయ్యారు. బ్రహ్మణోత్తమల వేదం మంత్రాల మధ్య కుంకుమార్చన జరిగింది.ఈ సందర్భంగా మహిళలు తమ పసుపు కుంకుమలను చల్లగా కాపాడాలని దేవిని వేడుకున్నారు.

## బతుకమ్మ సంబరాలు

రామారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని ఆయా గ్రామాల అంగన్వాడి సెంటర్ లలో బుధవారం ఘనంగా తెలంగాణ పండగ బతుకమ్మ ను రకరకాల పువ్వులతో తయారు చేసిన బతుకమ్మను చిన్నపిల్లలు సంతోషంగా ఆటపాటలతో సరదాగా పండగ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో



అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు , చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన కార్యాలయాన్ని ప్రారంభించిన సునీత

భిక్కనూరు,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి)
బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవలే ప్రభుత్వం పాలన అధికారులను నియమించడం జరిగింది.గ్రామస్తులు తహసిల్దార్ సునీత దేవి, ఆర్ బాలయ్య లను ఆహ్వానించి వారి చేతుల మీదుగా బుధవారం గ్రామ పాలన కార్యాలయాన్ని ప్రారంభించారు.తదనంతరం పాలనాధికారి అశోక్ శాలువాతో వారి ఇరువురిని సత్కరించారు .ఈ కార్యక్రమంలో గిరిధర్ బాలయ్య, గ్రామ పాలనాధికారి అశోక్, రేషన్ డీలర్లు ఇటిక్యాల సురేందర్ రెడ్డి, ఘటికే శ్రీనివాస్, మామిడి రాజు, దుర్గయ్య లు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

రామారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)
రథాల గైన్ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యుల ద్వారా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం శరన్నవరాత్రుల సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రంలో దేవి నవరాత్రులు ఘనంగా జరుగుతున్న క్రమంలో రథాల గైన్ దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో హిందూ ధర్మాన్ని చాటి చెప్పడానికి దుర్గామాత వద్ద సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం లో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, మాతృ శక్తి, దుర్గా వాహిని కార్యకర్తలు అలాగే గ్రామ ప్రజలు, భక్తులు,పాల్గొనడం జరిగింది.ఇలాంటి కార్యక్రమాలు అన్ని గ్రామాల్లో ఘనంగా జరపాలంటూ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# బతుకమ్మ సంబరాలు



ఎడపల్లి సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)
ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆస్పత్రి) ఆధ్వర్యంలో బుధవారం మహిళా సిబ్బంది (ఉద్యోగులు), బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంతకుముందుగా మహిళలు బతుకమ్మలను ఆసుపత్రి ఆవరణంలో ఉన్న మైసమ్మ గుడి వద్ద బతుకమ్మలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మకు తమమొక్కలను తీర్చుకున్నారు. అనంతరం మహిళలు బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆడుతూ పాడుతూ ఆసుపత్రి ఆవరణములో ఒకచోట పేర్చారు.అక్కడ గౌరమ్మకు ప్రత్యేక%శీ%గా పూజలు చేసిన అనంతరం మహిళ ఉద్యోగులు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటు ఆడుతూ పాడారు.ఈ సందర్భంగా ఎంపీహెచ్ఏ సిబ్బంది మల్లెపూల గంగామణి మాట్లాడారు. బతుకమ్మ అంటే గౌరమ్మ, గౌరమ్మంటే బతుకమ్మ, అనే సామెత ఉందని బతుకమ్మ అంటే మహిళలకు ఎంతో ఇష్టమైన పండగ, బతుకమ్మ పండుగ రోజున చిన్నారి బాలికలు ,మహిళలు ,వృద్ధులు రంగురంగుల పూల బతుకమ్మలను తమ వాకిట్లో పేర్చి ఆడుతూ పాడుతూ తమ ఆనందాన్ని పంచుకుంటారు.ఏది ఏమైనా అప్పటికి బుధవారం ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను ఆస్పత్రి మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.అనంతరం స్థానిక చెరువులో బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. వైద్యాధికారులు వినీత్ కుమార్ రెడ్డి, వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ కృష్ణమోహన్,ఆస్పత్రి మహిళా ఏఎన్ఎంలు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడపరాదు

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి).
డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 17-09-2025నాడు నాగ్‌పూర్ గేట్ వద్ద సబ్ ఇన్‌స్పెక్టర్ ఎండీ. షరీఫ్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో నాయుడు చరణ్ (26) డిచ్పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామం, వృత్తి డ్రైవర్, మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు తేలింది. శ్వాస పరీక్షలో మోతాదుకు మించి మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో, అతడిని అరెస్టు చేశారు.తరువాత అతడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ విచారణ అనంతరం నిందితునికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు. శిక్షను అనుభవించేందుకు అతడిని జైలుకు తరలించారనీ డిచ్పల్లి ఎస్సై షరీఫ్ ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై షరీఫ్ తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్ 24
ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందల్వాయి తాండాకు వెళ్లే రోడ్డు కు ఆనుకొని ఉన్న వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని వ్యక్తి పడి మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు స్థానికులు. ఇందల్వాయి ఎస్సై సందీప్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇందల్వాయి గ్రామ సమీపంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి ఇందల్వాయి పోలీసులు చేరుకొని పరిశీలించగా సుమారు 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి పొలంలో పడి మృతి చెంది ఉన్నాడని తెలుపగా పోలీసులు మృతదేహానికి శవ పరీక్షలు నిర్వహించారు. అనంతరం గుర్తుతెలియని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు.

## పిపి దయాకర్‌కు సన్మానం

నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 24 (ప్రజా జ్యోతి)
నూతనంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన ఆర్. దయాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించిన మాల మహానాడు నాయకులు. అనంతరం రాష్ట్ర నాయకుడు గైని గంగారం మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులలో శిక్షలు పడేలా చూడాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకరి విజయ, మాల మహానాడు రూరల్ మండల అధ్యక్షుడు బేగరి శోభన్,




నగర ప్రధాన కార్యదర్శి ఆసది విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 24
గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ తెలిపారు. గన్నారం గ్రామం లో పోషణ్ మాసంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుందని అన్ని విటమిన్లు కలిగిన తాజా ఆకుకూరలు కూరగాయలు చిక్కుడు జాతుల గింజలు మొలకెత్తిన విత్తనాలు నారింజ, నిమ్మ విటమిన్ సీ కలిగిన పదార్థాలు, విటమిన్ డి కొరకు ఉదయం సాయంత్రం వేళ సూర్యరశ్మి తగిలేలా వ్యాయామం చేయాలన్నారు. కాల్షియం అధిక మోతాదులో గల పాలు గుడ్లు తీసుకోవాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు అయితే మునగ ఆకు,బెల్లం పట్టీలు,తాజా ఆకుకూరలు, క్యారెట్లు, బీట్రూట్ లు అధికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవము అయ్యేలా అందరిని ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవానికి ప్రోత్సహించాలని సాధారణ ప్రసవము, శస్త్ర చికిత్స మధ్య తేడాలను తెలపాలన్నారు. దంపుడు బియ్యం తీసుకోవడం ద్వారా విటమిన్ బి కాంప్లెక్స్ అధికంగా లభిస్తుందని పాలిష్ బియ్యం వాడరాదని తెలిపారు. సూర్యోదయానికంటే ముందే నిద్రలేచి



సాధారణ వ్యాయామం నడక మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. సాధారణ ప్రసవం కొరకు తగిన యోగ చేయాలని గర్భిణీ స్త్రీ లచే చేయించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. ఐరన్ ఫోలికాసిడ్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం అమ్మఒడి ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ జ్యోతి, గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి పర్యవేక్షకులు శోభా, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, ఎం.ఎల్.ఎచ్.పి. స్రవంతి, ఆనంద్ ఆరోగ్య కార్యకర్తలు రేణుక,పాల్గొన్నారు..